**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.12.10.2018.**

# భవానీ సేవాదళ్ సిబ్బందికి సూచనలు ఇచ్చిన క్రైమ్ డిసిపి గారు

విజయవాడ ఇంద్రకీలాద్రిపై ది. 10. 10. 2018 నుండి ది. 18. 10. 2018 వరకు జరిగే దసరా వేడుకలను పురస్కరించుకుని, ఈ సందర్భంగా ఉత్సవాలకు విచ్చేసే దివ్యాంగులు మరియు వృద్దులకు అసౌకర్యాలకు గురికాకుండా వారికి సేవలు అందించాలనే సంకల్పంతో నూతనంగా విజయవాడ నగర పోలీస్కమీషనర్ శ్రీ ద్వారకా తిరుమలరావు గారు మూడు షిఫ్టులలో మొత్తం 120 మంది పోలీస్ సిబ్బందితో భవానీ సేవాదళ్ సిబ్బంది విధులు నిర్వహించడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది. 12. 10. 2018న విజయవాడ, క్రైమ్ డి.సి.పి శ్రీమతి బి.రాజకుమారి గారు భవానీ సేవాదళ్ సిబ్బందికి సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ క్రమంలో భవానీ సేవాదళ్ సిబ్బందికి తగు సూచనలు ఇచ్చి దర్శనానికి వచ్చు దివ్యాంగులు, వృద్ధులు మరియు మహిళలకు అమ్మవారి దర్శనం చేయించు విదంగా తగు చేయతనందించ వలసినదిగా సూచించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో విజయవాడ క్రైమ్ డిసిపి శ్రీమతి బి.రాజకుమారి ఐపిఎస్, క్రైమ్ ఏసిపి శ్రీ వర్మ గారు, ఇన్స్పెక్టర్ శ్రీ వెంకటేశ్వర రావు మరియు పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

--xx--